నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట



మంగళవారం జనవరి 2024

## ప్రజావాణి దరఖాస్తుల

### సత్వర పరిష్కారం పై దృష్టి సారించాలి.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు.

వివరాలు 3లో

## జర్నలిస్టుల సంక్షేమానికి..

## ప్రభుత్వం పాటుపడాలి

### అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులా..?

–టీవైజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చెల్మేడ అనిల్ కుమార్



వివరాలు 5లో

### జిన్నారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన...

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సోమవారం సందర్శించారు.పలు రికార్డులను పరిశీలించారు.పోలీసు సిబ్బంది కి పలు సూచనలు చేశారు.విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి,సిఐ వేణు కుమార్, ఎస్ ఐ విజయ్ రావు, ఎస్సైలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాయ్ కిడ్స్ కొంపల్లి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు
- అంబరాన్ని తాకిన వార్షికోత్సవ సంబరాలు
- విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ సతీష్ కుమార్
- జాయ్ కిడ్స్ – జె ఐ ఎస్ కొంపల్లి డైరెక్టర్, ప్రిన్సిపాల్ సుధారాణికి ప్రశంసా పత్రము అందజేసిన జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ **ఫౌండర్ సతీష్ కుమార్**





కొంపల్లి మేజర్ న్యూస్:కొంపల్లి మున్సిపల్ లో జాయ్ ఇంటర్నేషనల్ కిడ్స్ స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వార్షికోత్సవం వేడుకలు ఘనంగా కనుల పండుగ వాతావరణం లో నిర్వహించారు.జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు.2023-24 వ సంవత్సరపు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నరు. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ సతీష్ కుమార్ మాట్లాడాతు విద్యార్థులు విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వివరాలు 3లో

## నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి...

## ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయ

- సిఫార్సు కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- ముఖ్యమంత్రితో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీపై మాట్లాడిన ఎమ్మెల్యే
- మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే తీపికబురు

– మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లాలోని నిజాంషుగర్స్ చక్కెర కర్మాగారంను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పునప్రారంభించేందుకు చర్యలు చేపట్టిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నిజాం షుగర్స్ పునప్రారంభ విషయమై నియోజక వర్గ ఎమ్మెల్యే గా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు కమిటీలో మెంబర్ గా చేర్చుకుందని తెలియజేశారు. మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే మంచిరోజులు రానున్నాయని, ఎన్నో టన్నుల చెరుకును పండించే మెదక్ జిల్లా రైతాంగానికి ప్రత్యేక రాష్ట్రంలో ఆకలిచావులకు బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం అయ్యిందని ఆయన మండిపడ్డారు. ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా 1100 మంది ఉద్యోగులు మెదక్ మంబోజిపల్లి చక్కెర కర్మాగారంలో పనిచేశారని ఆయన గుర్తుచేశారు. చక్కెర కర్మాగారం ను మూసివేసిన రోజు నుండి నేటి వరకు అక్కడి ఉద్యోగులు, చెరుకు పండించే రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని ఆయన తెలిపారు. త్వరలోనే మెదక్ జిల్లా రైతాంగానికి తీపికబురు తెలియజేస్తానని ఆయన హామీనిచ్చారు.

వివరాలు 3లో

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్





వివరాలు 3లో

# 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు

## జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ:01-02-2024 గురువారం నుండి తేదీ:15-02-2024 గురువారం వరకు మూడు విడుతలుగా నిర్వహింపబడతాయన్నారు. మెదక్ జిల్లాలో సైన్స్ గ్రూపులకు సంబంధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 3594 మంది, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో 602 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 528 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం జనరల్ ఒకేషనల్ గ్రూపులకు కలిపి 35 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఈ 15 రోజులపాటు ఉదయం షిఫ్టులో 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ లో 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కనీసం అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను వారు విద్యాభ్యాసం చేస్తున్న ఆయా కళాశాలలో పొందాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి కొత్తగా ప్రథమ సంవత్సర విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు 16-02-2024 శుక్రవారం రోజున ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తాం. ఇంగ్లీష్ ప్రాక్టికల్ కి సంబంధించి పరీక్షా సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించబడతాయి. అదేవిధంగా గత సంవత్సరం ప్రథమ సంవత్సరంలో నైతికత- మానవ విలువలు పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు 17-02-2024 రోజున పరీక్ష నిర్వహిస్తున్నాం. పరీక్షా సమయం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. 19-02-2024 సోమవారం రోజున ప్రథమ సంవత్సర విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునన్నారు. ఆయా కళాశాల ప్రిన్సిపల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి విద్యార్థులు పరీక్ష రాసేలా చూడాలి. ప్రాక్టికల్ పరీక్షల నిర్వాణ కోసం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గాగల హై పవర్ కమిటీని ఇంటర్మీడియట్ బోర్డు నియమించింది. ఈ కమిటీలు జిల్లా ఎస్పీ /పోలీస్ కమిషనర్, ఇంటర్మీడియట్ ఆర్ జె డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు అదనంగా డీసీ మెంబర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షా నిర్వహణను పర్యవేక్షిస్తుంటాయి. ప్రాక్టికల్ పరీక్షల కోసం ఎంపిక చేసిన కేంద్రాల వారీగా డిపార్ట్మెంటల్ అధికారులను కూడా నియమిస్తాం. జిల్లాలో ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసే విషయంలో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలుతీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ అన్నారు.

# నైపుణ్యం ఉంటే గరిష్ఠ వేతనంతో ఉద్యోగం పొందొచ్చు









పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఆకర్షణీయమైన ప్యాకేజీలతో మంచి ఉద్యోగాలను పొందాలంటే అందుకు అవసరమైన నైపుణ్యాలను అలవరచుకోవడం అవశ్యమని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య స్పష్టీకరించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ) ఆధ్వర్యంత్ బిల్డింగ్ అండ్ కెరీర్ ఫుల్ఫిల్మెంయినే అంశంపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరో సెమిస్టర్లో ఉన్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని, అన్ని శిక్షణా తరగతులకు విద్యార్థులంతా క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు. వచ్చే ఏడాది వంద శాతం ప్రాంగణ నియామకాలు సాధించాలనే లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. ఉన్నత చదువులైనా, లేదా ప్రాంగణ నియామకాలైనా, విద్యార్థులకు ఇష్టమైన కెరీర్ మార్గాన్ని ఓ స్పష్టతతో ఎంపిక చేసుకుని, అందుకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకు సాగాలని సీజీసీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్ స్పష్టీకరించారు. విద్యార్థి అభిరుచికి అనుగుణంగా తగు మార్గదర్శనం చేసే సిబ్బంది కెరీర్ గైడెన్స్ కేంద్రంలో అందుబాటులో ఉంటారని చెబుతూ, తమ విభాగం నిర్మాణం, బాధ్యతలను వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 66 కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలు చేపట్టగా, కేవలం 50 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని, గరిష్ఠ వార్షిక వేతనాలు ఇవ్వజూపిన దాదాపు పది-పన్నెండు కంపెనీలకు ఒక్కరు కూడా ఎంపిక కాలేదని ఆయన విచారం వెలిబుచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మెరుగైన నైపుణ్యాలను అలవరచుకోవాలని సూచించారు. ప్రతి సెమిస్టర్లో 30 గంటల కెరీర్ గైడెన్స్ శిక్షణ ఉంటుందని, దీనికి అదనంగా 6, 7 సెమిస్టర్లలో 30 గంటల ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ప్రతిభకరబరచిన 600 మందిని ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీలు, మిగిలిన వారు సర్వీస్ బేస్డ్ కంపెనీలలో ఉద్యోగాలు పొందేలా తర్ఫీదు ఇస్తామని డిప్యూటీ డైరెక్టర్ (నైపుణ్యాభివృద్ధి) డాక్టర్ సురేష్ వివరించారు. ఏయే మాడ్యూల్లో ఎటువంటి శిక్షణ ఇస్తారో ఆయన విడమరిచి చెప్పారు. గీతం వెబ్సైట్ ద్వారా ప్రాంగణ నియామకాల కోసం పేర్లు నమోదు చేసుకోవడం, ఆన్లైన్లో రుసుము చెల్లించే విధానాలను శిక్షణాధికారి బి. సంతోష్కుమార్ తెలియజేశారు.

# బాధ్యతలు చేపట్టిన పలువురు సీఐలు

## - అభినందనలు తెలిపిన సీపీ. డాక్టర్ బి. అనురాధ




సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్ద ఎత్తున సీఐ లు బదిలీలు కాగా, కోత్తగా వారి స్థానంలో పలువురు ఆయా పోలీస్ స్టేషన్ లలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు సిద్దిపేట సీపీ. డాక్టర్ అనురాధ ను కలిసి పూల మొక్కను అందజేయగా, ఆమె వారిని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టి సీపీని కలిసిన వారిలో సిద్దిపేట టూ టౌన్ సీఐ బి. ఉపేందర్, రూరల్ సీఐ యం. శ్రీను, త్రీ టౌన్ సీఐ సీ. హెచ్. విద్యాసాగర్, తోగుట సీఐ ఎస్.కె. లతీఫ్ లు ఉన్నారు. సీపీ ని కలవడానికి ముందు సీఐ లు వారి పోలీస్ స్టేషన్ లలో చార్జ్ తీసుకున్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ కార్యా లయంలో మండలంలోని అయా గ్రామాల సర్పంచులను సోమవారం మండల పరిషత్ అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగ సన్మానించారు. గ్రామాలాభివృద్ధిలో సర్పంచులు పాత్ర కీలకపాత్ర పోషించారని ప్రజాప్రతినిధులు,అధికారులు అభినందించారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కడగండ్ల కవిత,ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ,వైస్ ఎంపీపీ చెలుకల సభిత,ఎంపీడీఓ దమ్మని రాము,ఎంపీఓ విష్ణు వర్ధన్,పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# తిరుమలకు ఐదో రోజు కొనసాగుతున్న పాదయాత్ర



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ నుండి తిరుమల కు పాదయాత్ర బొల్లారం పురపాలక సంఘం కాటారం చంద్రశేఖర్ బృందం ఐదో రోజు పాదయాత్ర కొనసాగుతోంది.మహబూబ్ నగర్ జిల్లా బీచుపల్లి నుండి సోమవారం పాదయాత్ర కొనసాగుతోందని కాటారం చంద్రశేఖర్ తెలిపారు.బొల్లారం మాజీ వార్డు సభ్యులు పెంటారెడ్డి, సాయి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాదయాత్ర బృందానికి సంఘీభావం తెలిపారు.

# బచ్చు గూడెంలో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్





పటాన్ చెరు మేజర్ న్యూస్ : దశాబ్ది కాలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి తార్కానంగా తీర్చిదిద్దామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని బచ్చుగూడెం గ్రామంలో 50 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత మురుగు నీటి కాలువలు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లను సోమవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మేజర్ గ్రామపంచాయతీ లతో పాటు నూతన గ్రామపంచాయతీలను సైతం అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్ళామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ శర వేగంగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమతి రామచందర్, ఎంపీటీసీ మమతా బిక్షపతి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆస్తుల బహిరంగ వేలంకు నోటీసు

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; నర్సాపూర్ గ్రామం.నర్సాపూర్ మండల నికి చెందిన పైడి శ్రీధర్ గుప్త రెవెన్యూ బకాయిలు 47,17,36,860 రూపాయలు ( నలబై ఏడు కోట్ల , పదిహేడు లక్షల ముప్పయి అరు వేల ఎనిమిది వందల అరవై ) రూపాయలు చెల్లంచవలసి ఉన్ననందున ,పైడి శ్రీధర్ గుప్త కు ఉన్న చరాస్తులు తేదీ 13-02-2024 రోజున ఉదయం 11 గం: లకు మెదక్ జిల్లా నర్సాపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు బహిరంగ వేలం ద్వారా విక్రయినీచ బడుతుందని , స్థిరాస్తులు భూములు/ గృహాలను తేదీ 27-02-2024 రోజున ఉదయం 11 గం: లకు నర్సాపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు బహిరంగ వేలం ద్వారా విక్రయినీచ బడుతుందని అత్యధిక బిడ్ నమోదు చేసినవారికి చెందుతుందని కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా జాయ్ కిడ్స్ కొంపల్లి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి...
నేటి శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన అంశాలను చేపడుతున్నమన్నారు. అనంతరం జాయ్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ సుధారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు విద్య తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ సతీష్ కుమార్, కో ఫౌండర్ ,ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, సుధా సాగర్ చిలుక మేనేజింగ్ డైరెక్టర్- ప్రిన్సిపాల్ ఆఫ్ జాయ్ కిడ్స్,వైస్ ప్రిన్సిపాల్ డి.నాగమణి,ఉపాధ్యాయులు, కార్ 24 సీనియర్ మేనేజర్ సేల్స్ హెడ్ ఏ పి - తెలంగాణ విశాల్ ఆనంద్, సందీప్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ హైదరాబాద్ కోష్ బిల్డర్స్-ఫోర్స్ మోటార్స్ డీలర్ షిప్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎంపీ

నిజాంపేట్ మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపి కాలేరు బాలకిషన్ మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంత్యక్రియలో హాజరై కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కర్ సీనియర్ నాయకులు కాసుల బాలరాజ్ వారి వెంట ఎంపీటీసీ లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ రాధా కిషన్ మాజీ ఎంపీపీ మల్లేశం శంకరయ్య స్వామి తయార్ అలీ రషీద్ కల్హేర్ మండల అధ్యక్షుడు పోచయ్య మాజీ ఎంపిటిసి రాంచేందర్ సర్పంచ్ పరుశరామ్ జల శంకర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి... ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయ

– మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మొదటిపేజీ తరువాయి...
నిజాం షుగర్స్ పునప్రారంభ సిఫారసు కమిటీ చైర్మెన్ మెంబర్ గా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.హర్షం వ్యక్తం చేసిన జిల్లా రైతాంగం నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పై నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడమే కాకుండా పునప్రారంభం పై సిఫారసు కమిటీని ఏర్పాటు చేసి అందులో కమిటీ మెంబర్ గా ఎమ్మెల్యే ఉండడం ఇక్కడి రైతాంగానికి ఎంతో ఉపయోగకరం అని, త్వరలోనే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వం చెప్పడంతో జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రత పాటించాలి: ఎం.వి.ఐ.జయప్రకాష్ రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణం పస్తపూర్ చౌరస్తా 65 వ నెంబరు జాతీయ రహదారి పక్కన ఆర్టీవో కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 35వ జాతీయ రోడ్డు భద్రత మసోత్సవా భాగంగా వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు వాహన దారులకు రోడ్డు భద్రత అవగాహనను వెకిల్ ఇన్ స్పెక్టర్ జయప్రకాష్ రెడ్డి, ఎల్ అండ్ టి పెట్రోలింగ్ సిబ్బంది, ఆర్టీసీ డీఎమ్ సూర్యనారాయణ, సంతోష్ ద్విచక్ర వాహన దారులకు, ఆటో, బస్సు, లారి డ్రైవర్ కు రోడ్డు భద్రత కరపత్రాలను పంచుతూ ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి వాహన దారులకు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో



జహీరాబాద్ ఆర్టీసీ సిబ్బంది, ఎల్ అండ్ టి సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారం పై దృష్టి సారించాలి.

మొదటిపేజీ తరువాయి...
సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అధనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించడం పై దృష్టి సారించాలన్నారు. జాప్యం చేయరాదన్నారు.ప్రజావాణిలో 76 అర్జీలు రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 27 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 49 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ విద్యసంస్థలు (కళాశాలలు, పాఠశాలలు), వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పీహెచ్సీలు, సబ్ సెంటర్ల కు అవసరమైన వసతుల కల్పన కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైన అంగన్వాడి భవనాలకు ప్రతిపాదనలు ఇవ్వాలని, అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భవనాల రిపేర్లు, సిసి రోడ్స్, అప్రోచ్ రోడ్ తదితర మరమ్మత్తులను గుర్తించి ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి వాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ధ్వజం

–ఎమ్మెల్యే కవ్వంపల్లిపై వాఖ్యలు చేస్తే సహించేదిలేదని హెచ్చరిక

బెజ్జంకి,సూర్యన్యూస్:మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు ఖండించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మాట్లాడారు.అధికార దుర్వినియోగంతో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలోని అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యతలేకుండా చేపట్టి ప్రజా ధనాన్ని దోపిడి చేశాడన్నారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో లోపాలను ఎత్తిచూపి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ దేనని.ఇకనుండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే



బాలకిషన్,బీఆర్ఎస్ శ్రేణులు అనుచిత వాఖ్యలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సూచనలు,సలహాలు చేస్తే సహృదయంతో స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,నాయకులు అక్కరవేణి పోచయ్య, శానగొండ శ్రావణ్,రోడ్డ మల్లేశం,మంకాల ప్రవీణ్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,కత్తి రమేశ్ తదితరులు హజరయ్యారు.

## టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్ టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం రోజున జిల్లా పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సతీష్ కుమార్ రెడ్డి, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శులు ఆర్ మల్లేశం, జి.శివాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరుగు ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన టీచర్లకు ప్రభుత్వం న్యాయం చేసే చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వైజ్ఞానిక మహాసభలకు విరాళం అందించిన బక్కి వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత ప్రధాన అంశంగా ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నామని , అసమాన సమాజంలో సమానత్వ విద్య, మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం అను అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ సి కాశీం ,బుర్ర రమేష్ ,ఏ నరసింహారెడ్డి, చందన చక్రవర్తి,ఎన్.వేణుగోపాల్ తదితరులు ప్రసంగించనున్నారని అన్నారు,ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భూంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్ ,టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్స్ ఎ.రాంచంద్రం, సి.హెచ్ నాగరాజు , మండల ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ , నాయకులు రవిశంకర్ ,దయాసాగర్ , వినయ్ కుమార్, ఉపాధ్యాయులు భాగ్యమ్మ, పద్మావతి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎంపికైన దుర్గప్పగారి అశోక్ గౌడ్

### పలు పార్టీలో కీలక నామినేటెడ్ పదవులుచేసిన నాయకుడు



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా నర్సాపూర్ మునిసిపల్ చైర్మన్ గా దుర్గప్పగారి అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో తూప్రాన్ మునిపల్ కమిషనర్ జయచంద్ర రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో 9 మంది బీ అర్ ఎస్ కౌన్సిలర్ ల తో పాటు స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, ఎం ఎల్ సి లు యాదవ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి ల అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మునిసిపల్ చైర్మన్ గా కొనసాగిన మురళి యాదవ్ బీ జే పీ లో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేపథ్యంలో అయన పై 9 మంది బీ అర్ ఎస్ కౌన్సిలర్ లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వడం జరిగింది. దాంతో తనకు సరైన కొరం లేదని గ్రహించి పదవికి రాజీనామా చేశారు. దాంతో వైస్ చైర్మన్ గా ఉన్న నహి మోద్దిన్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ రోజు జరిగిన రెగ్యులర్ మునిసిపల్ చైర్మన్ పదవి కోసం ఇన్చార్జి గా వ్యవహరిస్తున్న నహి మొద్దిన్, చిరకాలంగా పార్టీ కోసం పని చేస్తున్న అశోక్ గౌడ్ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి లు సమావేశమై అశోక్ గౌడ్ పేరును ప్రకటించారు. దాంతో ఇన్చార్జి గా కొనసాగుతున్న నహి మోద్దిన్ మినహా 8మంది కౌన్సిలర్స్ ను క్యాంపు కు తరలించారు. కాగా చైర్మన్ పదవిని ఆశించిన నహిమొద్దిన్ ను ఎట్టకేలకు సునీతా రెడ్డి నచ్చజెప్పి సోమవారం నాడు జరిగే ఎన్నిక జరిగే స్థలానికి తీసుకువచ్చారు. 11 గంటలకు సభ్యులు నేరుగా క్యాంపు నుంచి మునిసిపల్ కార్యాలయం కు చేరుకున్నారు. వీరి వెంట స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఏమ్మెల్సీ లు యాదవ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి లు తో కలిపి 11 మంది ఏకగ్రీవంగా మద్దతు తెలుపడం తో మొదటి వార్డు సభ్యుడు అశోక్ గౌడ్ ఎన్నికైనట్లు అధికారి ప్రకటించారు. మొదటి వార్డు సభ్యుడు అశోక్ గౌడ్ మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికైన నేపథ్యంలో అభిమానులు , ప్రజా ప్రతినిధులు , నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని అభినందనలు తెలుపుతూ శాలువాలు, పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు.

## నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

### : జిల్లా అధ్యక్షులు జస్వంత్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : గత యాసంగి లో వడగళ్ల వానకు ధాన్యం రాలిపోయి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ జశ్వంత్ రెడ్డి తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వము నష్టపోయిన రైతుల పొలాలలో తిరిగి రాలిన ధాన్యాన్ని పర్యవేక్షించి పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేశారని గత ప్రభుత్వము మాటలతో రైతుల మోసం చేశారు తప్ప ఎవరికి రూపాయి కూడా చెల్లించలేదని ఆయన మండిపడ్డారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతు ప్రభుత్వం గా రైతులకు అండగా నిలిచి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి భూపాల్ రెడ్డి తోగుట మండల కార్యదర్శి పొందు నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడిస్) గరిమా అగ్రవాల్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 27 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్ద శంకరం పేటకు కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే రాక




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : నేడు పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించే మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరు కానున్నట్లు పెద్దశంకరపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ సోమవారం తెలిపారు.. జహీరాబాద్ పార్లమెంటు ప్రబారి బద్దం మహిపాల్ రెడ్డి.. మెదక్ సంగారెడ్డి జిల్లాల బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గోదావరి అంజిరెడ్డి తదితరులు హాజరుకానున్నారు.. మండల స్థాయి బిజెపి నాయకులు కార్యకర్తలు.. అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు మండల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండలంలోని సర్పంచులకు ఘనంగా సన్మానం చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:విజయవంతంగా ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవిని పూర్తిచేసిన సందర్భంగా జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు( ఎంపీపీ) రవీందర్ గౌడ్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు సన్మానం చేయడం జరిగింది.ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సేవలో అహర్నిశలు కష్టపడుతూ గ్రామ ప్రజలను గ్రామాన్ని అభివృద్ధి చేసిన సర్పంచులకు సన్మానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజాసేవలో ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ఎంపీఓ సంతోష్ ,సర్పంచులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : కాకతీయ నగర్ కాలనీ ,మహిళలు పలు సమస్యల వినతపత్రం ఇచ్చిన సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ అధికారులతో కలిసి కాలనీ సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించడం జరిగింది.వినతపత్రంలో ఉన్న ప్రధానసమస్య కరెంటు లైన్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 5 మధ్యలో ఉన్న హై టెన్షన్ లైన్ మరల ప్రారంభిస్తారు అధికారులు వచ్చి చెప్పడంతో భయాందోళనికి గురిఅయ్యాం అని,మరల ప్రారంభిస్తే చివర ఉన్న ఇల్లుల వారికీ తీవ్రంగా ఇబ్బంది పడతారు అని,గతంలో ఇలాగే లైన్ వెయ్యడంతో కొన్ని అనివార్యనా కారణాల వల్ల ఇద్దరు మరణించారు అని,కావున మరల లైన్ పునర్ప్రారంభం చెయ్యకుండా చూడాలి అని ప్రయాతనలో మహిళలు తెలుపగా ఎలక్ట్రిసిటీ ఎడి తులసీరామ్,ఏఈ ప్రశాంత్ కు చూయించి,లైన్ వెయ్యకుండా ప్రత్యోపకారంగా చూడాలి అని కార్పొరేటర్ గారు ఆదేశించడం జరిగింది.అలాగే కాలనీ లో మిగిలి ఉన్న సీసీ రోడ్ గురించి మొన్ననే 50.00 లక్షలు మంజూరు చేయించాం అని అన్ని రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తాం అని పర్యటించి హామీ ఇచ్చిన కార్పొరేటర్.వారితో కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,గోల శ్రీనివాస్,నరేంద్ర బాబు,రమేష్ బాబు,రమేష్,సీఎం మల్లేష్,కుమ్మరి సత్యనారాయణ,పెద్ద ఎత్తున మహిళలు తదితరులు.

# చదువుతోనే ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు.

## క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : చదువుతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేట లో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 54 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఉపకార వేతనం అందించారు.. ఈ సందర్భంగా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ విద్య అనేది వికాసాన్ని అందిస్తుందన్నారు.. మనం ఎంత సంపాదించినా ఎవరో ఒకరు దోచుకుంటారు కానీ విద్యను మాత్రం ఎవరు దోచుకోలేరని వివరించారు.. అన్ని దానాల్లో కన్నా విద్య దానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.. సమాజానికి ఉపయోగపడే విధంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు.. నవ సమాజ నిర్మాణం కోసం విద్య ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు.. క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు.. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని మౌలిక వసతులు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా ఇలాంటి సంస్థలు కృషి చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ అనూజ్ మైత్రి మెదక్ డిఎస్పి ఫణి కుమార్.. టి ఎల్ ఎం ఎస్ వి సయ్యద్ అహ్మద్ షేక్.. ఆర్ఇఎంఎస్ వి ఎండి రెహమాన్ ఖాన్.. ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి.. ఐ ఎం ఎస్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్.. అల్లాదుర్గం సిఐ జార్జ్ పెద్దశంకరపేట ఎస్సై బాలరాజ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి గ్రామ సర్పంచ్ సన్మానించిన వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు



మునిపల్లి : మండల కేంద్రమైన మునిపల్లి గ్రామ సర్పంచ్ వీర శైవ లింగాయత్ సమాజం నాయకుడు రమేష్ ని మునిపల్లి గ్రామ వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు సోమవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీర శైవ లింగాయత్ సమాజం నూతన సంవత్సరము డైరీని ఆయనకు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి.

## –అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులా..? –టీ వై జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు చెల్మెడ అనిల్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు చేల్మెడ అనిల్ కుమార్. తెలంగాణలోని సమస్యలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తున్న అన్ని రంగాల జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడాలి అని తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు చేల్మెడ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులను నిర్లక్ష్యం చేసింది అని అన్నారు.జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులు మండలాల వారీగా ఒక్కొక్క సంస్థకు ఇద్దరు ఉంటారని అక్రిడేషన్ మండలానికి ఒకరికి మాత్రమే ఉంటుందని గత ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు.అక్రిడేషన్ ఉన్న ఒక్కరికి ప్రభుత్వం ఇంటి స్థలం ఇస్తే మరి అక్రిడేషన్ లేని జర్నలిస్ట్ ఏం చేయాలో చెప్పాలని ప్రశ్నించారు. ఏదైనా సంస్థలో మూడు సంవత్సరాలు పనిచేసిన జర్నలిస్టులను, సీనియర్ జర్నలిస్టులను గుర్తించి ప్రభుత్వం ఇంటి స్థలాల తో పాటు వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చిందని మిగతా జర్నలిస్టులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే హెల్త్ కార్డు తో పాటు సంక్షేమ పథకాలు పొందే వారిలో వీరిని చేర్చాలని కోరారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టులు ఎప్పటికీ ప్రభుత్వానికి మార్గ నిర్దేశ కులేనని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అంతా ఏకమై సమస్యలపై పోరాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ.వై.జె.ఎఫ్ ఎల్లప్పుడూ పాటు పడుతుందని అన్నారు. తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు మార్గ నిర్దేశం లో తమ యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

# సందల్ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీ.సీ కాలనీ,బీరప్ప బస్తీలలో హజ్రత్ సయ్యద్ సహా గోరేబాబా దర్గా, సందల్లో మైనారిటీ సోదరులు నిర్వహించిన ఉత్సవ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చాదర్ సమర్పించి మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... మైనార్టీల అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో సీ.ఎం కేసీఆర్ విశేషంగా కృషి చేశారన్నారు. దర్గా అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు రవూఫ్ , అయూబ్, అజామ్, ఖాసీం, షాధాబ్ , అక్కు , పాను ,టి. భాస్కర్ , బీరప్ప , సతయ్యనారాయణ , నాగరాజు , శైలేష్ , సాయి , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సీనియర్ జర్నలిస్టుకు ఘన సన్మానం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఓ ప్రత్యేక సమావేశంలో ఉమ్మడి జిన్నారం మండలాల సీనియర్ జర్నలిస్ట్ సార శ్రీనివాస్ ను ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. పత్రిక రంగంలో గత పాతిక సంవత్సరాలుగా సేవలు కొనసాగించడం ఎంతో గొప్ప విషయమని ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ప్రజాప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, జనాభాయి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన కంటి వైద్య శిబిరం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.. మేడి విజన్ ఐ హెల్త్ కేర్ సెంటర్ వారి సహకారంతో ఈ క్యాంపు నిర్వహించారు.. అధిక సంఖ్యలో ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాంబయ్య గారి నర్సింలు.. మల్కాపురం మోహన్.. బండల నారాయణ ప్రభాకర్ మెడివిజన్ ఐ హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ దీప్... సిబ్బంది గిరీష్ రావత్.. ఉదయ్ కుమార్ ఆంజనేయులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్‌లో విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్,లో మరో గుండె మార్పిడి చికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వయించారు. అనంతపూర్ జిల్లాకు చెందిన 25 ఏళ్ల సాఫ్ట్వేర్ ఉద్యోగి మిస్టర్ దినేష్కు కేర్ ఆసుపత్రి వైద్యులు నిర్విరామంగా శ్రమించి గుండె మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసారు. కొంత కాలంగా దినేష్ గుండె డైలేటెడ్ కార్డియోమయోపతి తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయినప్పుడు శ్రీ దినేష్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది, శ్వాస తీసుకోవడంలో అతని దైనందిన జీవితానికి అంతరాయం ఏర్పడింది. ఆటోమేటిక్ ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డీఫిబ్రిలేటర్ ఇంప్లాంటేషన్ చేయించుకున్నప్పటికీ, అతని పరిస్థితి మెరుగుపడలేదు. నిపుణుల మార్గదర్శకత్వం కోరుతూ, శ్రీ దినేష్ బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ మరియు గుండె మార్పిడి సర్జన్ అయిన డాక్టర్ నగేష్ ని సంప్రదించారు. దీనితో డాక్టర్ నగేష్ మరియు వారి వైద్య బృఎందం సమగ్ర మూల్యాంకనం తర్వాత, గుండె మార్పిడి సరైన చర్య అని నిర్ధారించబడింది. దీనితో మిస్టర్ దినేష్ జీవందన్లో నమోదు చేయబడ్డారు, మరియు రెండు నెలలకు పైగా ఆత్రుతతో వేచి ఉన్న తర్వాత, సరైన గుండె దాతను గుర్తించడం జరిగింది. కేర్ హాస్పిటల్స్‌లోని వైద్య బృఎందం, డాక్టర్. నగేష్ నాయకత్వంలో, మరొక ఆసుపత్రిలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన రోగి నుండి గుండెను సేకరించి గుండె మార్పిడి శస్త్ర చిక్సితను కేర్ హాస్పిటల్స్‌లోని చీఫ్ కార్డియాక్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డాక్టర్ నగేష్ మరియు వైద్య బృఎందం విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సను నిర్వయించారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సల వల్ల ఎంతోమంది నిరుపేదలు వునర్జీవం పొందుతున్నారని రాష్ట్ర జీవన్ దాన్ ఇంచార్జి డాక్టర్ స్వర్ణలత చెప్పారు. అవయవదా నంపై అవగాహన పెరిగితే చాలామందికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియాది కీలక పాత్ర అన్నారు. అవయవదానంపై అవగాహన పొంద డానికి అవయవదానంలోను, అవ యవమార్పిడి శస్త్రచికిత్సల్లోనూ దేశంలోనే రాష్ట్రం తొలిస్థానంలో ఉన్నదని తెలిపారు. అవయవమార్పిడి శస్త్రచికిత్సను ప్రభుత్వం ఆరో గ్యశ్రీ కింద ఉచితంగా చేయిస్తున్నదన్నారు. అవయవ దానం కోసం ముందుకొచ్చేవారి సమాచారాన్ని జీవ న్ద్ వెబ్సైట్లో ఉంచుతామని, ఎవరైనా బ్రెయిన్ డెడ్కు గురైతే బంధువులకు కౌన్సెలింగ్ ఇచ్చి అవయ వాలు సేకరిస్తామని చెప్పారు. అతని అవయవాలు సరిపోయే రోగికి అమర్చుతామని వివరించారు.అవయవదానంతో మరణించి కూడా జీవించవచ్చని, ఇది ఎంతో మందికి వునర్జన్మను ప్రసాదిస్తుందని కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్, పేర్కొన్నారు. డాక్టర్ అజిత్ సింగ్ ఆసుపత్రి మెడికల్ సూపెరిఇండెంట్ మాట్లాడుతూ అవయవ దానం చేసే దాతలు దైవంతో సమానమని అవయవాలను దానం చేసిన దాతలకు ప్రత్యేక కృఎతజ్ఞతలుతెలిపారు . అవయవదానం చేయడం దేవుడు ఇచ్చిన వరము న్నారు. దీనివల్ల మనిషి మరణించి కూడా ఇతరుల శరీ రాల ద్వారా జీవించవచ్చన్నారు

# ఉమ్రాకు వెళ్ళిన అబ్బు షేర్ భాయ్‌ను సత్కరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సోమవారం ఉమ్రాకు వెళ్ళుతున్న ఎం.డి. లైన్స్‌కు చెందిన అబ్బు షేర్ భాయ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హారూన్ ఫర్హాన్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఆమిర్ అలీని సత్కరించిన ఎస్‌ఎం ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర గవర్నర్ కోటాలో ఏమ్మెల్సీగా నియమితులయిన సియాసత్ ఉర్దు దినపత్రిక ఏడిటర్ అమీర్ అలీని మర్యాద పూర్వకంగా టి.ఎన్.జి.వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీకల్సి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ మైనార్టీ వర్గానికి అమీర్ అలీ సేవలు ఎంతో అవసరమని,రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గవర్నర్ కోటాలో ప్రొ.కోదండరామ్,అమీర్ అలీలను నియమించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి శిరస్సువంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ నసీరుద్దీన్,వికాస్‌రెడ్డిలు పాల్గొన్నారు

# యూ5ఎ క్రియేటివ్ మల్టీమీడియా సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## ● యువత మల్టీ మీడియా రంగంలో రాణించాలి ● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం క్రియేటివ్ మల్టీ మీడియా సంస్థ వారు రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి. సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు.యూ5ఎ సంస్థ చైర్మన్ సి.హెచ్ . సుబ్రహ్మణ్య శ్రీనివాస్ గత 22 సంవత్సరాలుగా మన దేశంలోని వినియోగదారులతో పాటు విదేశాలలో కూడా మంచి పనితనంతో వినియోగదారులను సంపాదించుకొని వారికి అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయిలో సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించడం హర్షణీయమని ప్రశంసించారు. సృజనాత్మకత రంగం వారి అవసరాలు, వ్యాపారం, వాణిజ్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉంటుందని అందుకోసం యువత ఆ రంగంలో కూడా వృత్తి రీత్యా స్థిరపడాలని, తద్వారా ఎంతో మందికి స్ఫూర్తిని అందించాలని సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు.

# ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో సి.ఎం. రేవంత్‌రెడ్డి పాల్గొంటున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 31వ తేదిన ఎల్బీ స్టేడియంలో నూతనంగా నియమింపబడే స్టాఫ్ నర్సులకు ఉద్యోగ నియామకాల పత్రాలు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు శరవేగంగా చేపడుతున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టినా చోంగ్తు,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్,బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,జాయింట్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ ఆశోక్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిలతో ప్రత్యేకంగా క్రిస్టినా చోంగ్తు సి.ఎం. రేవంత్‌రెడ్డి పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





కాప్రా, మేజర్‌న్యూస్ ః కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన లక్ష్మారెడ్డి రెడ్డి ని చర్లపల్లి కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీదేవి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సత్కరించి,మల్లన్న క్షేత్రం వద్ద భక్తులకు అన్ని రకాల సదుపాయాల కల్పనకు కృఎషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 500 మంది నిరుపేద రోగుల సహాయకులకు పరిశుభ్రమైన మాంసహార భోజనాన్ని వడ్డించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ స్వర్గీయులైన తన తల్లిదండ్రుల పేరుమీద ట్రస్ట్‌ను నిర్వహిస్తూ,వారి ఆశీర్వంతో తన కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్ధతుతో సర్వ శక్తిమంతుడు,తనను ప్రతి సామాజీక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకున్నందుకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈనాడు ప్రత్యేకంగా అందరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,మహ్మద్ అబ్దుల్ ముజీబ్,వైదిక,బి. శంకర్,శ్రీధర్‌నాయుడు,ఆసుపత్రి అధికారి శేఖర్, జిల్లా జిల్లా అసోసియేట్ జిల్లా ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్,ముస్తఫా షరీఫ్,హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు.



‘ ఉమ్మడిసింగు’ పురస్కారంః ఆధ్యాత్మిక గేయాల రచయిత బండారుపల్లి రామచంద్రరావుకుఇ మానవతావాది ఉమ్మడిసింగు హనుమంతరావు స్మారకపురస్కారాన్ని శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ త్యాగరాయగానసభలో ప్రదానం చేసింది.ముఖ్యఅతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ హాజరయ్యారు. రఘుశ్రీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## కలెక్టరేట్లో ఈవీఎం డెమోన్స్ట్రేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలోని ఓటర్లకు ఈ వి ఎం, వివి ప్యాట్ లపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఇవియంపై ఓటు వేసి ,వివీ ప్యాట్ లో చెక్ చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఈ అర్ ఓ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసామని, నమూనా పోలింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఏ విధంగా ఓటు వేయాలి, వేసిన ఓటును ఏ విధంగా చూసుకోవచ్చు అన్న అంశంపై మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఓటర్లు ఇట్టి అవగాహన కేంద్రాలను వినియోగించుకుని అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,డి అర్ ఓ నగేష్, ఏ ఓ పరమేష్, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రేశం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహులు, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బండి శంకర్, దుర్గా రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేగుంట మండలంలోని అసంపూర్తి పనులను పూర్తి చేయిస్తా

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట: మేజర్ న్యూస్ ::--గత దశాబ్ద కాలంగా చేగుంట మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయిస్తానని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం చేగుంట మండలం ఇబ్రహింపూర్ గ్రామంలో తన ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అసం పూర్తిగా ఉన్న నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత దశాబ్ద కాలం ముందున్న ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరి పాలించినప్పటికీ ఆ పనులను పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. లక్షలాది రూపాయలను ఖర్చు చేసిన పూర్తి కాకుండా మిగిలిపోయిన పనులను కావాలని పూర్తి చేయకపోవడం వారి దుర్బుద్ధి కి నిదర్శనం అన్నారు. అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన నిర్మాణాలు అప్పటినుండి అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నిటిని పూర్తి చేయిస్తానని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో ప్రజలు దరఖాస్తుల లో కోరిన పనులను కూడా ప్రభుత్వం పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు .ఇబ్రహీంపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయించేదుకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ సంఘం భవనాన్ని పూర్తి చేయించాలని సంఘ ప్రతినిధులు అయనను కోరారు. భారతదేశానికి స్వాతంత్ర



సముపార్జనకు అహింస మార్గం కాదని, ఆయుధం పట్టాల్సిందే అన్న సిద్ధాంతం మార్గంలో పయనించి ఆంగ్లేయులను గడగడ ఆడించిన విప్లవ వీరుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్ల నవీన్ కుమార్, రాంపూర్ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, ఇబ్రహీం పూర్ సర్పంచ్ రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జూకంటి రాజు గౌడ్, నాయకులు సంద్రుకు శ్రీకాంత్, సిరిగోజి నర్సింలు,పుర్ర ఆగం , సాయి గౌడ్ ,మాజి సర్పంచ్ బెదరబోయిన నాగభూషణం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి.**
**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పిల్లలలో నులిపురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వంద శాతం తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యారోగ్య శాఖ అధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు.నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారన్నారు. దీనిని నివారించేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 12 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు,జూనియర్ కళాశాలలో,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఒకటి నుండి 19 సంవత్సరాల వయసువారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ఏవైన కారణాలతో ఫిబ్రవరి 12న మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 19 వ తేదీన మాప్ అప్ రోజున అందజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమం నూటికి నూరు శాతం



విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు ప్రణాళికతో పని చేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో 19 సంవత్సరాల లోపు పిల్లలు 4 లక్షల 05 వేల 207 మంది ఉన్నారని, ఒకటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను నలిపి వేయించాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర ను చప్పరించేలా వేయించాలన్నారు. ఏ ఒక్కరిని వదలకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ప్లే స్కూల్స్ ను గుర్తించి 1 - 5 సంవత్సరాల వయస్సు పిల్లల వివరాలు తీసుకొని అందరికీ మాత్ర వేసేలా చూడాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై అన్ని గ్రామాలలో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయించాలని డీ పి ఓ కు సూచించారు. మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలో ఉన్న అందరు పిల్లలు కవర్ అయ్యేలా పర్యవేక్షించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖ, అనుబంధ శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, డాక్టర్ శశాంక్, డాక్టర్ రాజేశ్వరి,విద్యా, ఎస్సీ ఎస్టీ బీసీ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, డిపిఓ సురేష్ మోహన్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పదివేల రూపాయల చెక్కు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి.

